నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
గురువారం ఫిబ్రవరి 20, 2025 www.navatelangana.com

సెల్‌ఫోన్ చెరలో చిన్నారులు

- సెల్ ఫోన్‌లకు బానిసలుగా చిన్నారులు
- పిల్లల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న తల్లిదండ్రులు



నవతెలంగాణ - మహమ్మదాబాద్

ఆధునిక సాంకేతికతతో లాభాలు ఎన్ని ఉన్నా లెక్కకు మించిన దుష్ఫలితాలు ఉన్నాయన్నది వాస్తవం . చాలామంది పిల్లలు డిజిటల్ ఉపకా రణాలకు అతుక్కుపోవడం సర్వసాధారణమైంది.ఒకప్పుడు ప్రేమాను రాగాల మధ్య గడిచిన బాల్యం, నేడు సాంకేతిక ఉపకారణాల మధ్య చిక్కుకుంది. ఉద్యో గ వ్యాపారాలు ఇతర బాధ్యతలతో తల్లిదండ్రులు తీరిక లేకుండా గడుపుతూ పిల్లల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న సాంస్కృతి రోజురోజుకు పెరిగిపోతుంది.ఇలాంటి దోరణులకు సాధ్యమైనంత త్వరగా అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఉంది. చిన్నారులు పుట్టిన నెల రోజులకే సెల్ ఫోన్లు చూపించి ఆడిపిస్తున్నారు. చిన్నా రులు ఆడుకోవాలన్న, ఏడవకుండా ఉండాలన్న సెల్‌పోన్ తప్పనిసరిగా మారింది.

తల్లిదండ్రులే ప్రధాన కారణం..

చిన్ననాటి నుంచే బాల్యమంతా సెల్ ఫోన్, సోషల్ మీడియాకే అంకితం చేస్తూ బాల్యమంతా బానిసగా గడుపుతున్నారు. దీనికి ప్రధాన కారణం తల్లిదండ్రులే అని చెప్పవచ్చు పిల్లలకు సెల్ ఫోన్లు అలవాటు చేసే తల్లిదండ్రుల ప్రేమకు దూరం చేస్తున్నారు. సోషల్ మీడియాలోనే రోజంతా గడుపుతున్నారు. దీంతో చదు వులకు కూడా పిల్లలు దూరమవుతున్నారు. ఇన్ స్టాగ్రామ్, ఫేస్బుక్, ఎక్కువగా ప్రస్తుతం చిన్నారులు పెద్దలు కూడా అధికంగా వినియోగిస్తున్నారు. చుట్టూ నలుగురు ఉన్నా కూడా సోషల్ మీడియాతోనే ఉంటున్నారు. ఇన్ స్టాగ్రామ్‌లో రిల్స్ చేయడం, పోస్టులు పెట్టడానికి సరిపోతున్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ఫోటోలను మార్ఫింగ్ చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారని వార్తలు కూడా రోజు చూస్తున్న వింటున్న ప్రస్తుత యువత మాత్రం ఆగడం లేదు తమ పిల్లలు రిలీస్ చేసేందుకు తల్లిదండ్రులే ప్రోత్సహించడం విడ్డూరం . పిల్లలపై బాధ్యత పెద్దల పట్ల గౌరవం, తల్లిదండ్రులపై ప్రేమ చూపడం మానేశారు. ఇలా సోషల్ మీడియాలో బందీగా తమ బాల్యాం గడుపుతున్నారు. సోషల్ మీడియాకు బానిసగా మారారు. పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వ కుండా తల్లిదండ్రుల బాధ్యత తీసుకోవాలి విద్యావంతులు అంటున్నారు.

చెదిరిన గూడు..
చేరదీసే వారు కరువు

- మతిస్థిమితం కోల్పోయి రోడ్డు మీద మహిళ జీవనం



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని కూచూరు గ్రామానికి చెందిన మంగలి యాదమ్మ గ్రామంలోని రోడ్డు ప్రక్కన ఓ చింత చెట్టు కింద ప్రమాదకరమైన పరిస్థితుల్లో దుర్భరమైన జీవనం గడుపుతుంది. ఆమె నివాసం ఉండడానికి సొంత ఇల్లు లేకపోవడంతో అందరూ వచ్చి పోయే రోడ్డుపైనే ఈగలు, దోమలు నిరంతరం సంచరించే డ్రైనేజీ ప్రక్కన చింత చెట్టు కింద రోడ్డు పక్కన దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నది. రాత్రి, పగలు ఆ చెట్టు కిందనే ఆమె జీవనం కొనసాగిస్తున్నది. అందరూ ఆమె దుర్భర జీవనాన్ని చూస్తూ వెళ్తున్నారే తప్పా ఎవరూ కూడా ఆమెకు ఓ గూడు కల్పించి ఆదుకుందామని ఆలోచించడం లేదు. దాంతో గత 15 రోజులుగా ఆమె చెట్టు కిందనే జీవనం కొనసాగిస్తున్నది. కూచూరు నుంచి రుద్రారం వెళ్లే రోడ్డు ప్రక్కన ఆమె ప్రమాదకరంగా జీవిస్తున్నది. వాహన చోదకులు ఏమాత్రం ఏమరుపాటుగా ఆ ప్రాంతంలో డ్రైవింగ్ చేసినా యాదమ్మ ప్రాణాలు హరీమనే ప్రమాదం నెలకొన్నది. గ్రామానికి చెందిన మంగలి బసప్పకు అంజమ్మ భార్య. ఇద్దరు సంతానం కలిగిన తర్వాత ఆమె మతిస్థిమితం కోల్పోవడంతో ఆయన యాదమ్మను రెండవ వివాహం చేసుకున్నాడు. ఆమెకు ఒక కొడుకు పుట్టిన తర్వాత బసప్ప కూడా మతిస్థిమితం కోల్పోయాడు. ఆ తర్వాత తన కుమారుడు హరికుమార్‌తో కలిసి ఆమె తమ పెంకుటింటిలో నివసించేది. వర్షాల కారణంగా పెంకుటిల్లు కూలిపోవడంతో కొన్నాళ్లు ఇతరుల ఇళ్లలో అద్దెకు నివసించింది. ఆమె గత కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయినట్లు ఆ గ్రామస్థులు అంటున్నారు. అందుకే ఇలా ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. అందుకే గ్రామంలోని ఓ అంగన్వాడీ కేంద్రం భవనంలోని ఓ మూలకు నివసించేదని, ఇటీవల ఆ అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం మంజూరు కావడంతో నూతన భవన నిర్మాణం నిమిత్తం పాత భవనాన్ని కూల్చివేశారు. దాంతో ఆమె జీవనం రోడ్డు పాలయ్యింది. ఉన్న ఒక్కగానొక్క కొడుకు పోలేపల్లి సెజ్‌లో గల ఓ కంపెనీలో కార్మికుడిగా పని చేస్తూ అక్కడే నివాసముంటుండగా తల్లి యాదమ్మ ప్రమాదకరమైన పరిస్థితుల్లో రోడ్డు ప్రక్కన చెట్టు కింద దుర్భరమైన బతుకును వెళ్లదీస్తున్నది. ఎవరైనా దాతలు స్పందించి ఆమెకు ఓ చిన్న పాటి గూడు సౌకర్యం కల్పిస్తే ఓ నిండు ప్రాణాన్ని రక్షించిన వారవుతారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ



నవతెలంగాణ - నవాబ్‌పేట

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంను కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. సామాజిక, ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ , కుల సమగ్ర సర్వేలో వివరాలు నమోదు చేసుకొనని వారు ఈ నెల 28 వరకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో, మున్సిపల్ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. https://seeepcsur-vey.cgg.gov.in వెబ్ సైట్ ను పారం డౌన్ లోడ్ చేసుకొని వివరాలు పూర్తి చేసి సంతకంతో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో సమర్పించవచ్చని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని డోర్ లాక్, ఇతర కారణాల వలన నమోదు చేసుకొనని హౌస్ లిస్టింగ్ జరిగిన వారు వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రం కు వచ్చిన వారి వివరాలు వెంటనే నమోదు చేయాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంను తనిఖీ చేశారు. ధరణి పోర్టల్‌లో దరఖాస్తులు,ప్రజావాణి దరఖాస్తుల పై సమీక్షించారు. ధరణి,ప్రజావాణి పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ గోవింద రెడ్డి, డీ.టీ.సువర్ణ, ఆర్ఐ కిరణ్ కుమార్ , సూపరింటెండెంట్ గాయత్రి , సీనియర్ అసిస్టెంట్ నారాయణ , జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, సిబ్బంది గోపాల్ , బుచ్చన్న , రాజు , రాకేష్ , రూప , శిరీష , షాహిన్ పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని లోకిరేవు గ్రామం లోని చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద బుదవారం శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేశారు. ఆయన హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకులు, మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు అని స్మరించుకున్నారు.అలాగే అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, కొల్లి నర్సింలు రక్తందానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హర లింగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేష్, శివకుమార్, యువజన అధ్యక్షులు నీల కంఠం, మాజీ సర్పంచ్ కృష్ణయ్య,యాదయ్య, బాలరాజు, శ్రీను,సురేందర్, వినోద్ యాదవ్, సంతోష్ నాయక్, మంగేశ్,పోమల్ నరేష్, కొల్లి నర్సింలు, ఎరుకల రాము, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహాన్నిఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ - బాలానగర్

చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి బుధ వారం ఆవిష్క రించారు. బాలానగర్ మండల పరిధి లోని పెద్దరేవెల్లి గ్రా మంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీని యర్ నాయకులు సాదు వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆదిరమ ణారెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి. ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి సాటి శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల ప్రజలు, యువకులు చత్రపతి శివాజీ అభిమానులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని..
వామపక్షాల ధర్నా



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించాలని సీపీఐ(ఎం), సీపీఐ , సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ధర్నా చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, రైల్వే లైన్‌లకు బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐ(ఎం) కార్యాలయం , సీపీఐ కార్యాలయం నుంచి పదర్శనగా మూడు పార్టీల ఆధ్వర్యంలో తెలం గాణ చౌరస్తాలో వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడే జరిగిన ధర్నాలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆదాని, అంబానీల బడ్జెట్ అని కార్మిక కర్షక వ్యవసాయ కూలీలకు వ్యతిరేకమైన బడ్జెట్ గా అభివర్ణించారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాల కిషన్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా ఢిల్లీ, గుజరాత్ ,బీహార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నికి మాత్రమే బడ్జెట్ కేటాయించిందని. తెలంగాణకు మొండిచేయి చూయించిందని ధ్వజమెత్తారు. మాస్ లైన్ జిల్లా నాయకులు సీ. వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు పాలమూరుకు బడ్జెట్లో కేటాయింపులు చేయాలని, లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్ల వెల్లి కురుమూర్తి మాట్లాడుతూ 50, 65 వేల కోట్ల బడ్జెట్లో కార్మికులకు, రైతులకు ,వ్యవసాయ కూలీలకు గ్రామీణ పేదలకు బడ్జెట్లో మొండిచేయి చూపారని అన్నారు. ఈ బడ్జెట్ కార్పోరేట్ల బడ్జెట్ గా అభివర్ణించారు. సీపీఐ జిల్లా నాయకులు సురేష్, పద్మావతి, సీపీఐ(ఎం) నాయకులు వీ. పద్మ , మాస్ లైన్ నాయకులు బాలు, గణేష్‌లు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌ను సవరించకపోతే క్షేత్రస్థాయి నుంచి ఢిల్లీ వరకు వామపక్షాలు ఉద్యమాలు చేపడతాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన పన్నుల వాటా కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే బడ్జెట్‌ను సవరించాలని ప్రజా అనుకూల బడ్జెట్‌ను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ, మోడీ విధానాలకు వ్యతిరేకంగా బడ్జెట్ ను సవరించాలని, కార్పొరేట్ల బడ్జెట్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజకుమార్, చంద్రకాంత్, ప్రశాంత్, భరత్ నందు భగవంతు, సీపీఐ నాయకులు అల్వాల్ రెడ్డి , మంగనూరు వెంకటయ్య, శంకర్ నాయక్, శ్రీనివాసులు, మాస్ లైన్ నాయకులు కోళ్ల అంజన్న, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 8 న మయూరి బ్రాండ్ విస్తరణ

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మయూరి బ్రాండ్‌ను విస్తరింప చేస్తామని, మీరే మహబూ బ్ నగర్ రోల్ మోడల్స్ , మీరు శక్తికి ప్రతి రూపం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు లో భాగంగా బుధవారం ఎమ్మెల్యే తన సొంత నిధులతో అందించిన వృత్తి నైపుణ్య శిక్షణను మొదటి బ్యాచ్ లో 224 మంది మహిళలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీడి. జానకి ,ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి ప్రసన్నతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక కార్యక్రమాన్ని మొదలు పెడితే ముందు కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడుతుందనే ఒక మంచి ఆలోచన, సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే మీలో దాగిన ట్యాలెంట్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగిందన్నారు.మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కూడా అదేనని స్పష్టం చేశారు. మహిళలు బాగుంటేనే కుటుంబం సైతం బాగుంటుందని, కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుందన్నారు.మహబూబ్ నగర్‌లో ట్యాలెంట్‌కు కొదవే లేదని మీరు నిరూపించారని అన్నారు. మయూరి అనే బ్రాండ్‌ను మార్చి 8 న మహిళా దినోత్సవం సందర్భంగా విస్తరిస్తున్నట్లు స్పష్టం చేశారు. మీరు ఎంత ఎత్తుకు ఎదగాలనుకొన్నా అందుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఎదగాలనే ఆశ ఆకాంక్ష మీలో నిండుగా ఉండాలని , మిమ్మల్ని చూసి మరికొందరు స్ఫూర్తిని పొందాలన్నారు. ఎమ్మెల్యే ఎంతో శ్రమకోర్చి తన సొంత నిధులతో మన మహబూబ్ నగర్ లోని మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ నవరత్నాలు శిక్షణ సెంటర్‌లో శిక్షణ పొందిన మీరంతా కూడా ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. మీరు ఎంచుకున్న , నేర్చుకున్న ట్రేడ్ గురించి పూర్తిగా అవగాహన కలిగి ముందుకు పోవాలని, మీరు ఏది మొదలు పెట్టినా అది డిమాండ్ ఉండేటట్లు చూసుకోవాలని, బ్యాంకు ద్వారా రుణాలు పొంది మీరు స్థాపించే పరిశ్రమ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎస్పీ డీ.జానకి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏ ఉద్దేశంతో అయితే ఈ కార్యక్రమాన్ని రూపొందించారో ఆ ఉద్దేశాన్ని మీరు నిజం చేయాలని, మీరందరూ ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అన్ని విధాలా మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి ,మహిళలు కలిసి కలెక్టర్, ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సెట్విన్ విజయ్ కుమార్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, కాంగ్రెస్ నాయకులు గుండా మనోహర్, రాజు గౌడ్, ఖాజా , పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ , డీఎస్ఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌ను సవరించేదాకా పోరాడుతాం : సీపీఐ(ఎం)





నవతెలంగాణ - హన్వాడ

కార్పొరేట్‌లకు అనుకూల విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వెంటనే సవరించాలని, బడ్జెట్‌ను సవరించే వరకు ప్రజల పక్షాన పోరాడతామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏ. లక్ష్మయ్య అన్నారు. బుధవారం వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. హన్వాడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర తిరుమలగిరి రాములు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏ లక్ష్మయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారులపై విధించే పనులు 22 శాతం నుంచి 15 శాతం తగ్గించారని అన్నారు పేదలు, మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే వస్తువులపై విపరీతమైన పన్నులు విధిస్తున్నారని అన్నారు. ఉద్యోగస్తులపై 30 శాతం పన్ను విధిం చిందని అన్నారు. సంపద సృష్టికర్తలైన ప్రజలు, రైతులు, కార్మికులను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు కేంద్రం ఊడిగం చేస్తుందని విమర్శించారు. పేద ప్రజల ద్వారా ఆదాయాన్ని పొంది వారి కోసం ఖర్చు చేయకుండా బడా కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ దోచుకుం టున్నారని విమర్శించారు. దేశ ఆర్థిక అభివృద్ధి ముందుకు వెళ్లాలంటే ప్రజలు కొనుగోలు శక్తి పెరగాలని, ప్రజలకు ఉపాధి కల్పించాలని, ఆ దిశగ బడ్జెట్లో ప్రతిపాదనలు లేవన్నారు. ప్రజ లకు ఉపాధి కల్పించకుండా దేశ అభివృద్ధి ఎలా సాధ్యమనిప్రశ్నిం చారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపాధిని పెంచే ఉపాధి హామీ పథకానికి నిధులు లేవని అన్నారు. కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌ను సవరించి విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి హామీ తదితర సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపు పెంచే వ రకు సీపీఐ(ఎం) ప్రజలకు అండగా నిలిచి పోరాడు తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల నాయకులు బాలయ్య , వెంకటయ్య, శ్రీనాథ్ , చెన్నయ్య పాల్గొన్నారు .

పెట్టుబడిదారులకు అనుకూలంగా బడ్జెట్ ..

నవతెలంగాణ - బాలానగర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025- 26 బడ్జెట్ పేదలకు ఉపయోగపడే విధంగా లేదని, పెట్టుబడిదారులకు ఈ బడ్జెట్ ఉపయో గప డుతుందని, దీనిని నిరసిస్తూ బుధవారం బాలనగర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేస్తూ ఈ బడ్జెట్‌ను వెంటనే రద్దు చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దీప్లా నాయక్ మాట్లాడుతూ 2025 బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు మేలు కలిగించే విధంగా ఉందని, కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, ఎలాంటి ఉపయోగం లేదని, ఈ బడ్జెట్ వలన కార్మిక రంగం మరింత బానిసత్వంలోకి నెట్టబడుతుందని, పేదల సంక్షేమ పథకాలకు బడ్జెట్లో ఎలాంటి ప్రాధాన్యత లేదని విమర్శించారు. దేశంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు,స్కీం వర్కర్లు, వ్యవసాయ కూలీలకు ఎలాంటి నిధులు కేటాయించకపోగా, వారిని మోసం చేసేవిధంగా బడ్జెట్లో పొందుపరిచారన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతా రామన్ పెట్టుబడిదారులను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌ను ప్రవేశాెట్టడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించారని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయలేదని, కార్మికులకు కనీస వేతనా లను దృష్టిలో ఉంచుకోకుండా బడ్జెట్లో పొందు పర్చారన్నారు. ఈ బడ్జెట్‌ను వెంటనే రద్దు చేయా లని, పేదలకు కార్మికులకు ఉపయోగపడే బడ్జెట్‌ను పునపరిశీలి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) నాయకులు భీమ్లు నాయక్, శ్యాంసుందర్, వీరేశం, బుచ్చయ్య జంగయ్య రవి , చిన్నయ్య పాల్గొన్నారు

మండల కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా



నవతెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేటు శక్తులకు అనుకూలంగా కార్మికులకు కర్షకులకు ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న బడ్జెట్ నిరసిస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. బుధవారం భూత్పూర్ మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వీ కురుమూర్తి మాట్లాడుతూ కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మొద్దని రైతులకు ఇస్తున్న సబ్సిడీలో కోత విధించొద్దని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని అసంఘటిత కార్మికుల సంక్షేమ అంశాలను బడ్జెట్లో ప్రస్తావించాలని, రూ. 10 లక్షల బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలను కల్పించాలని, వంట గ్యాస్ పై ఇస్తున్న సబ్సిడీని కొనసాగించాలని, పెట్రోల్ , డీజిల్ , నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముం దు రెండు నెలల జీపీ వర్కర్స్ పెండింగ్ జీతాలను చెల్లించాలని, సబ్బులు, నూనెలు , బ్లౌజులు , డ్రెస్సులు ఐడీ కార్డులు తక్షణమే ఇవ్వాలని, ప్రమాద బీమా పాలసీ డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం సీనియర్ అసిస్టెంట్ రెహమాన్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష , కార్యదర్శులు మైబు, జీ. నారాయణ , గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నేడు, రేపు జిల్లాలో ..
రాష్ట్ర ఫుడ్ కమిషన్ పర్యటన

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నేడు రేపు తేదీల్లో జిల్లాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ పర్యటించ నున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు జడ్చర్లకు చేరుకుంటారని, జడ్చర్లలో రేషన్ షాపులు, అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించ నున్నట్లు పేర్కొన్నారు. జడ్చర్లలో రాత్రి బస చేసి శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

రైతులకు స్ప్రే పంపుల పంపిణీ



నవతెలంగాణ - హన్వాడ

ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో బుధవారం రైతులకు ఎలక్ట్రికల్ స్ప్రే పంపులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫౌండేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళి భాను పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తక్కువ ధరకే ఎలక్ట్రికల్ స్ప్రే పంపులు అందించడం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గతంలో వ్యవసాయ పనిముట్లు, ఒంటరి మహిళలకు నాటు కోళ్లు అందించామన్నారు. అలాగే రైతులకు ఫామ్ పాండ్‌లు తవ్వించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వసంత శ్రీనివాసులు, సీఎఫ్ ఎరుకల కిష్టయ్య , గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి, పెంటయ్య , బాలయ్య , నాగరాజు, బురని కిష్టయ్య , చంద్రకాంత్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

తీరిన కొర్ర తండావాసుల దాహం



నవతెలంగాణ - రాజాపూర్

రాజపూర్ మండల కేంద్రంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో దాదాపుగా ఎన్నో ఏళ్లుగా నీటి కొరత ఉండేది. మిషన్ భగీరథ నల్లాలు ఉన్న వాటర్ ట్యాంకుకు నీళ్ల ఎక్కకపోవడంతో ఇంటింటికీ నీళ్ల రావడం లేదని ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తండా వాసులు చించోడ్ అభిమాన్యు రెడ్డికి వివరించారు. తండాలో నీటి సమస్య చాలా విపరీతంగా ఉందని తమ సమస్యని పరిష్కరించండి సార్ అని కోరగా తండాప్రజల అభిప్రాయం మేరకు.. వెంటనే స్పందించి వెంబడే బోర్‌బండి పంపించి బోర్ వేయించారు. బోర్‌లో నీళ్ల పుష్కలంగా పడడంతో తండావాసులు చాలా ఆనందపడ్డారు. అప్పటికప్పుడే మోటర్ దింపి పైప్‌లైన్ సహాయంతో నీళ్లను ట్యాంకులకు ఎక్కించారు. బుధవారం చించోడ్ అభిమాన్యు రెడ్డి కొబ్బరికాయ కొట్టి మోటర్‌ను స్టార్ట్ చేశారు. ఆనంతరం తండవాసుల నీటి దాహం తీర్చినందుకు ఆనందంతో ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్, అభిమాన్యు యువసేన నాయ కులు కొర్ర హాతీరామ్ నాయక్,తావుర్య, చందా రవి, పాండు, లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ - హన్వాడ

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య సతీమణి చెన్నమ్మ అకస్మాత్తుగా మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి బోడ నరేందర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు అంత్యక్రియల కోసం పదివేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండ లక్ష్మయ్య, వడ్ల శేఖర్ , కృష్ణయ్య గౌడ్ ,నారాయణ రెడ్డి ,కురుమూర్తి యాదయ్య , గంగపురి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ ముత్యాల ప్రకాశ్ మృతి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ డీసీసీ అధ్యక్షుడు ముత్యాల ప్రకాశ్ (77) అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్లు మీడియా సెల్ జిల్లా కన్వీనర్ సీజే బెనహర్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన పలు పదవులను అధిరోహించారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో ముత్యాల ప్రకాశ్ పాల్గొ న్నారన్నారు. కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలంగా చురుగ్గా పనిచేశారు. 1981లో మున్సి పల్ కౌన్సిలర్ గా గెలుపొందారు. మహబూబ్ నగర్ సూపర్ బజార్ చైర్మన్, రీజినల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్, జెడ్‌ఆర్ యుసీసీ సభ్యుడిగా పనిచేశారు. 1999-2004 వరకు మున్సిపల్ చైర్మన్‌గా, 2005 నుంచి 2012 వరకు డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. 2012లో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ముత్యాల ప్రకాశ్ మృతిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ 2
వనపర్తి
గురువారం ఫిబ్రవరి 20, 2025 www.navatelangana.com

అక్రమ ఇసుక వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇసుక అవసరం ఉన్నవారు ప్రభుత్వం సూచించిన ఇసుక వాహనం ద్వారానే తీసుకోవాలని, దళారులను ఆశ్రయించవద్దని ఈ విషయంలో ప్రజలకు ఏమైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని ఆయన తెలిపారు. జిల్లా ప్రజల అవసరం మేరకు ప్రభుత్వ ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లాలో 12 ఇసుక రీచులు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుకను ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే ఐడీఓసీలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08545 233525కు ఫోన్ చేసి తెలుపు వచ్చిందని, నేరుగా వచ్చి సమస్య తెలియజేయాలనుకునేవారు ఐడీఓసీలోని రూల్ నెంబర్ 115కు వచ్చి తమ సమస్యలను తెలియజేసి సహాయం పొందొచ్చని, ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

నేడు వీపనగండ్లకు మంత్రి జూపల్లి రాక

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి, వీపనగండ్ల, కల్వరాల్ల, పుల్గర్ చర్ల, బొల్లారం గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సీసీ డ్రైనేజీలకు పలు అభివృద్ధి పనులకు గురువారం భూమి పూజ, శంకుస్థాపన చేయడానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ ప్రారంభించడానికి రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లవాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణ యాదవ్, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్, మండల పార్టీ సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, చక్ర వెంకటేష్, ఎస్.వెంకట స్వామి, సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సీజ్ చేసిన ఇసుక బహిరంగ వేలం

నవతెలంగాణ-పెబ్బేరు

మండల పరిధిలోని రామాపురం, రంగాపురం గ్రామాలలో తహసీల్దార్, భూగర్భజల అధికారులు 546 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దార్ లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను ఈనెల 22న తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మండల ప్రజలు ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనాలని ఆమె కోరారు.

ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-వీపనగండ్ల



చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామంలోని ఎస్సీ హాస్టల్‌ను, కస్తూర్బా గాంధీ పాఠశాలను మండల స్పెషల్ అధికారి డీఎల్‌పీఓ రఘు నాథ్ రెడ్డి, ఎంపీడీవో రమణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించారు. విద్యార్థులకు గదులు ఉన్నాయా, తాగునీటి సౌకర్యం, వసతులు సరిగా ఉన్నాయా లేదా, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేరా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు విద్యార్థులు కలిసి భోజనం చేసి పరిశీలించారు. విద్యార్థుల పట్ల అలసత్వం నిర్వహించినట్లయితే శాకాపురమైన చర్యలు ఉంటాయని నిర్వాహకులకు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఓ రామ స్వామి, పంచాయతీ కార్యదర్శి రవి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫార్మ్‌లో 4వేల కోళ్లు మృతి

నవతెలంగాణ-మదనాపురం



మండల పరిధిలోని కొన్నూరు గ్రామానికి చెందిన శివకేశవరెడ్డి పౌల్ట్రీ ఫామ్‌లో 4వేల కోళ్లు బుధవారం మృతి చెందాయి. విషయం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటేశ్వర రెడ్డి సంఘటన జరిగిన చోటుకు చేరుకొని పరిశీలించారు. కోళ్లు ఏ విధంగా చనిపోయాయో అన్న విషయంపై తగునమూనాలను తీసుకొని ల్యాబ్‌కు పంపించారు. వారం లోపల రిపోర్టులు వస్తాయన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ కోళ్లకు వేగంగా వ్యాపిస్తున్న తరుణంలోనే కొన్నూరు గ్రామంలో 4వేల కోళ్లు చనిపోయినట్లు నిర్ధారించారు. ఇలాంటి వ్యాధులు చోటు చేసుకోకుండా నులిపురుగుల మందు, కొక్కెర తెగుల టీకాలు వేయించాలన్నారు. చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో గుంతను తీసి అందులో పూడ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఒక్కసారిగా నాలుగు వేల కోళ్లు మృతి చెందడంతో యజమాని శివకేశవరెడ్డితో పాటు కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వీపనగండ్ల

కుటుంబ కలహాలతో వ్యక్తి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రాణి తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం గ్రామానికి చెందిన రాచాల శ్రీనివాస్ గౌడ్(50) భార్య పిల్లలతో మహబూబ్‌నగర్‌లో నివాసం ఉంటుండేవారు. గ్రామంలో వారి బంధువులు చనిపోవడంతో రెండు రోజుల క్రితం గ్రామానికి వచ్చారు. కుటుంబ కలహాలతో విసుగుచెంది బుధవారం తమ వ్యవసాయ పొలం దగ్గరికి వెళ్లి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నారని, భార్య నీరజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధితుల ఇళ్ల స్థలాల కొరకు సర్వే ప్రారంభం

నవతెలంగాణ-పెబ్బేరు



ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి పెబ్బేరు మండల పర్యటనలో భాగంగా ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులతో రోడ్డు బాధితుల ఇళ్ల స్థలాల కొరకు సమీక్ష నిర్వహించారు. పై ఆదేశాలను పరిగణలోనికి తీసుకొని బుధవారం పెబ్బేరు పీజేపీ కాల్వ ప్రక్కన గల భూమిని రోడ్డు బాధితుల ప్లాట్ల కొరకు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల సర్వేయర్ వెంకటలక్ష్మి, వనపర్తి, గోపాల్ పేట సర్వేయర్లు సందీప్, భాస్కర్, ఇరిగేషన్ ఏఈ రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. సర్వే రిపోర్టు వచ్చిన వెంటనే పెబ్బేరు ఎమ్మార్వోకి సమర్పిస్తామన్నారు.

నీటి కొరతతో నేటి సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నందు నీటి కొరత ఏర్పడుతున్నందున ప్రాజెక్టు కుడి, ఎడమలో కాలువలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడక ఏర్పడుతుందని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జుబేర్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం నాటికి ప్రాజెక్టు మొత్తం నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను 5.526 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నది. ఆవిరి ద్వారా 22, ఇతర మార్గాల ద్వారా 689, కుడి కాలువకు, 550 ఎడమ కాలువకు 450, మొత్తం అవుట్ ఫ్లో 1,771 క్యూసెక్కుల నీరు బయటకు వెళుతున్నట్టు తెలిపారు. వచ్చే వారంలో వారానికి రెండు రోజులు మాత్రమే నేటి సరఫరా కోన సాగుతుందని తెలిపారు. ప్రతి మంగళ, బుధవారాలలో నీరు వదలడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలను సద్వినియోగించుకోవాలి

వీపనగండ్ల : ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలను సద్వినియో గించుకోవాలని డీజీఎం వినోద్ సీన్హా ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఆలీ భాష అన్నారు. చిన్నంబాయి మండల కేంద్రంలో ఎస్‌బీఐ నూతన బ్యాంకును రిబ్బన్ కట్ చేసి వారు ప్రారంభించారు. బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్విని ఊహించుకోవాలని బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ చిన్నంబాయి శాఖ సిబ్బంది, గ్రామాల ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిజిటల్ బుక్స్ పంపిణీ

మదనాపురం : మండల పరిధిలోని కొన్నూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు మోడల్ డిజిటల్ బుక్స్‌ను దేవరకద్ర నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ అనంత్ శరత్ రెడ్డి బుధవారం పాఠశాల సిబ్బంది గ్రామస్తులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి స్వంత డబ్బులు రూ.20లక్షలతో డిజిటల్ బుక్స్‌ను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని పాఠశాలలకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లపై తహసీల్దారుల పర్యవేక్షణ ఉంచాలి : కలెక్టర్

నవతెలంగాణ-పెబ్బేరు



జిల్లాలో ఇసుక రీచులపై తహసిల్దార్లు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండల పరిధిలోని వై శాఖాపురం గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచును, రాంపురం గ్రామ శివారులో అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఇసుకరీచులపై సంబంధిత మండలాల తహసీల్దార్లు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక నిల్వలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు చేసే వారిపై నిఘా ఉంచి, సదరు వ్యక్తులపై వాహనాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాంపురంలో ఇటీవల అధికారులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను జాగ్రత్తగా పర్యవేక్షణలో ఉంచాలని, అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో నిఘా ఉంచాలని చెప్పారు. పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, ఇతర రెవెన్యూ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని వామపక్షల నిరసన







నవతెలంగాణ-వనపర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లు సవరించాలని డిమాండ్ చేస్తూ వామ పక్ష పార్టీలు సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిరసన సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండల రాజు, ఏ.లక్ష్మి, సీపీఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాకులను కొట్టి గద్దలకు పంచినట్టే విధంగా ఉందన్నారు. కార్మికులు, శ్రామికులు, రైతు కూలీల సంపదను దోచి కార్పొరేట్ సంస్థలైన అంబానీ ఆదానీలకు కట్టపెట్టే విధంగా బడ్జెట్‌ను రూపొందించారన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ తగ్గింపు రైతుల మెడకు ఉరితాడులని, ఉపాధి హామీ కూలీలకు బడ్జెట్ తగ్గించడం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమని, యూనివర్సిటీలకు నిధులను తగ్గించడం విద్యకు కొఠారి కమిషన్ ప్రకారంగా 6శాతం నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. వైద్య రంగాన్ని గాలికి వదిలేసిందని, అసంఘటిత రంగ కార్మికులకు బడ్జెట్‌లో వుసే ఎత్తలేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నిధులు తగ్గించి, బడుగు బలహీన వర్గాలను మరింత వెనుకబాటుకు గురి చేసే విధంగా ఈ బడ్జెట్‌కు రూపకల్పన చేశారని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక రైతు కూలీ వ్యతిరేక, కర్షక వ్యతిరేక, బడుగు బలహీన వర్గాల వ్యతిరేక బడ్జెట్‌ను సవరించి ఈ బడ్జెట్‌ను పున ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని, సంపాద మొత్తం ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్ పద్దులు ఎక్కువమటుకు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఉన్న బడ్జెట్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకురావడంలో వారు విఫలమయ్యారని, దీనికి బాధ్యత వహిస్తూ బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు డి.కురుమయ్య, జి.మదన్, జి.బాలస్వామి, ఎల్.బీసన్న, నాయకులు ఉమా, సాయి లీల, నందిమల్ల రాములు, జి.మన్యం, రత్నయ్య, ఎం.మన్యం, సీపీఐ నాయకులు రాంబాబు, చిన్న కురుమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్, మాస్‌లైన్ పార్టీల ఆధ్వర్యంలో ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో బుధవారం నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.రాజు, సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీహరి, మోస, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ప్రసాద్, సామెల్, వాపక్ష పార్టీల నాయకులు నరసింహ శెట్టి, భారతీయుడు, లక్ష్మీనారాయణ శెట్టి, ఇస్మాయిల్, బాలకృష్ణ, రాములు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను సవరించాలని వామపక్షాల ఆధ్వర్యంలో అమరచింత మండల కేంద్రంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా సీపీఐ(ఎం) మండల నాయకులు, బి.వెంకటేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జిఎస్. గోపి, సీపీఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఆర్యన్, రమేష్, అజయ్, రాఘవేంద్ర, శ్రీను, సీపీఐ మండల నాయకులు శ్యాం సుందర్, కుతుబ్, ఇజ్రాయిల్, మాస్‌లైన్ నాయకులు సామెల్, రత్నం ఉన్నారు.

మదనాపురం : కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్రాములు అన్నారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మదనపురంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చిరంజీవి, మనివర్ధన్, మొగిలి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

- కలెక్టర్ ఆదర్శ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్



ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు వేగంగా ఇండ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ సురభి సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలకు ముందుగా ఎంపిక చేయబడిన 15 గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. లబ్ధిదారులందరూ ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించి జిల్లా నిర్మాణం అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులందరిని సమావేశా నికి పిలిపించి కొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకునే వారికే పథకం వర్తిస్తుందని, ఇదివరకే సగం నిర్మించిన వారికి వర్తించదని వారికి తెలియజేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిఒక్క విషయాన్ని వారికి స్పష్టంగా తెలియ జేయాలన్నారు. ఇల్లు ప్రారంభించే సమయంలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని, తహసిల్దారు సైతం ఇసుక విషయంలో వారికి దగ్గరలో ఉన్న రీచ్ నుంచి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఇల్లు ప్రారంభమైన మొదటి రోజు సైట్ నుంచి పంచాయతీ కార్యదర్శులు ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాలని, ఇంటి నిర్మాణాన్ని బట్టి విడుదల వారీగా నగదు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వస్తుందని వారికి స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు. మిగతా గ్రామాలలో కూడా పథకాలు ఏ క్షణమైనా ప్రారంభమయ్యే అవకాశం ఉందని, కాబట్టి అర్హుల జాబితాలో మరోసారి వెరిఫై చేసి లబ్ధిదారుల ఫైనల్ జాబితా సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు. ఒక ఇంట్లో ఇద్దరికీ పథకాల లబ్ధి చేకూరకుండా జాగ్రత్తగా వెరిఫై చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు జాబితాలోకి రాకుండా చేసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో గ్రామాలలో, పట్టణాలలో ఎట్టి పరిస్థితిలోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మిషన్ భగీరథ నీటిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పరిస్థితుల్లో స్థానికంగా ఉండే బోర్లను వినియోగించేలా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో స్థానిక సాగునీటి వనరులు, బోర్లు, మోటార్లు, చేతి పంపులు ఏవైనా పనిచేయకుండా ఉన్నట్లయితే వెంటనే వారిని మరమ్మతులు చేయించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలను ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాలలో ఉండే ట్యాంకులలో నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పది రోజులకు ఓసారి క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. వాటర్ ట్యాంకర్లను అవసరాన్ని బట్టి ఉపయోగించుకోవాలని, స్థానికంగా ప్రత్యామ్నాయ నేటి వనరులు లేని గ్రామాలలో ప్రైవేటు బోర్లను అందుబాటులోకి తీసుకొని వాటి ద్వారా తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో ఎండ నుంచి ఉపశమనం కల్పించేందుకు నీడను, తాగునీటిని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో సాగు చేయని భూములను గుర్తించి మార్కింగ్ త్వరగా పూర్తిచేయాలని తహసీల్దార్లకు ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వే సమయంలో తాళం వేసి ఉన్న ఇండ్ల జాబితా మండల అధికారులకు పంపడం జరుగుతుందని, ఆ ఇండ్లను కూడా వేగంగా సర్వే చేసి 100శాతం సర్వే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీఓ ఉమాదేవి, డీపీఓ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, హౌసింగ్ అధికారులు వినోబా, పర్వతాలు, మిషన్ భగీరథ కార్యా నిర్వాహక ఇంజనీర్ మెగా రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలి : కలెక్టర్



నవతెలంగాణ-పెబ్బేరు

ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. బుధవారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి, పెబ్బేరు మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. నాగసానిపల్లిలో 156 మంది లబ్ధిదారులు గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక కాగా, ఈర్లదిన్నె గ్రామంలో 72 మంది లబ్ధిదారులు గ్రామసభ ద్వారా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంపై పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, స్థానిక పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించి వెంటనే నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన తర్వాత దశలవారీగా నగదు లబ్ధిదారులకు అందుతుందని చెప్పారు. ఇల్లు నిర్మాణం ప్రారంభించిన తర్వాత అనుమతులు ఇతరత్రా వాటికోసం ఎవరైనా డబ్బులు కావాలని డిమాండ్ చేస్తే అధికారులకు తెలపాలని, అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని చెప్పారు. 400 నుంచి 500 చదరపు అడుగులలో లబ్ధిదారులు తమకు నచ్చిన రీతిలో ఇంటిని నిర్మించుకోవచ్చని చెప్పారు. అన్ని మండల కేంద్రాల్లో రూ.5 లక్షలతో నమూనా ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరుగుతుందని, లబ్ధిదారులు కూడా దానిని చూసి రూ.5లక్షల లోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించుకునే వారికి వెంటనే అనుమతులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఇక ఇల్లు కట్టుకునేవారు ఇసుక కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు భరించుకొని తహసిల్దార్ అనుమతితో ఉచితంగా ఇసుక పొందవచ్చని కలెక్టర్ లబ్ధిదారులకు చెప్పారు. కొత్తగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించే వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నగదు లబ్ధి చేకూరుతుందని, ఇదివరకే నిర్మించిన ఇళ్లను మరమ్మతులు చేయడం వంటివి చేసే వారికి వర్తించదని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. నాగసాని పల్లి గ్రామంలో గోవిందమ్మ ఇంటి స్థలాన్ని, ఈర్లదిన్నె గ్రామంలో వరలక్ష్మమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించారు. సమావేశంలో శ్రీరంగాపూర్ తహసిల్దార్ మురళి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, పెబ్బేరు ఎంపీడీవో రవీంద్ర, శ్రీరంగాపూర్ ఎంపీడీవో, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

కాలిపోయిన ఫర్నిచర్ షాప్‌ను పరిశీలన



నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని బాలాజీనగర్ తాళ్లచెరువు సమీపంలో మంగళవారం రాత్రి ఫర్నిచర్ షాపు దగ్ధమైన విషయాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలుసుకొని పరిశీలించారు. ఈ అగ్ని ప్రమాదంలో సోఫా సెట్లు, కుర్చీలు, తలుపులు, దర్వాజాలు, డ్రెస్సింగ్ టేబుల్, గృహపకరణానికి సంబంధించిన ఫర్నిచర్, టేకు ఫర్నిచర్ లాంటివి పూర్తిగా కాలిపోయాయని దాదాపు రూ.80లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని బాధితుడు జీవన్ రావు ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే బాధితులని ఓదారుస్తూ ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని, ఆయనకు హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక మాజీ కౌన్సిలర్ సత్యం సాగర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, ఎల్ఐసీ కృష్ణ, బి.కృష్ణ, నక్క రాములు యాదవ్, కాంగ్రెస్ నియోజకవర్గ సమ న్వయకర్త లక్కాకుల సతీష్, కార్యకర్తలున్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి ఫోన్‌లో మాజీ మంత్రి పరామర్శ..



జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ 23 వార్డులో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగిన విషయాన్ని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలుసుకొని బాధితుడు జీవన్ రావును ఫోన్‌లో పరామర్శించారు. అగ్ని ప్రమాదం వలన నష్టం లక్షలలో ఉండడం దారుణమైన పరిస్థితని, అధైర్య పడవద్దని అండగా ఉంటామని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి వ్యాపారస్తులు నష్ట నివారణ కోసం బీమాను కచ్చితంగా కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ప్రమాదాస్థలిని మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సందర్శించి పరిశీలించారు. లక్షలలో నష్టం జరిగి బాధితుడు కష్టాలలో ఉన్నాడని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనను పరామర్శించిన వారిలో నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, జోయబ్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

మురళికి ఘన సన్మానం

నవతెలంగాణ-వీపనగండ్ల



మండల కేంద్రానికి చెందిన డి.మురళి 2008 డీఎస్సీలో గత ప్రభుత్వాల తప్పిదం వల్ల మెరిట్ జాబితా నుంచి ఉద్యోగాన్ని కోల్పోయారు. గత 15ఏళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్న అభ్యర్థులకు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు 2008 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం హైకోర్టు ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వీపనగండ్ల గ్రామానికి చెందిన డి.మురళి ఎస్‌జీటీ కాంట్రాక్టు ఉపాధ్యాయునిగా తూముకుంట ప్రాథమిక పాఠశాలలో జైనింగ్ అయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌జీటీగా నియామకమైన డి.మురళిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి, మండల నాయకులు సిహెచ్. వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, నిరంజన్, వెంకటేశ్వర్ల గౌడ్, సీనియర్ నాయకులు నల్లపోతుల బాల స్వామి, రాముడు, రఘు తదితరులున్నారు.

మురళికి కాంగ్రెస్ నాయకుల సన్మానం..

వీపనగండ్ల గ్రామానికి చెందిన డి.మురళి 2008 డీఎస్సీలో మెరిట్ సాధించగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఉద్యోగం కోల్పోయారు. 15ఏళ్ల నుంచి న్యాయం పోరాటం చేస్తున్న అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హైకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌జీటీ ఉపాధ్యాయునిగా మురళి ఎంపిక పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాము రాజశేఖర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, బసవరాజ్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు ముదిగొండ గోపి, కావలి మహేష్, బత్తుల యాదయ్య, బత్తుల గంగులు, సంగం వెంకటయ్య, మధుగని బాలపీరు, వీరబాబు, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

శివ స్వాముల ఇరుముడి మహోత్సంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ శివాలయంలో బుధవారం శివ స్వాముల ఇరుముడి మహోత్సవానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలా ధారణ వ్రత దీక్ష మనుషులలోని దుర్గుణాల ను దూరం చేసి దైవచింతనను పెంపొందించుటకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇరుముడు మహోత్సవ నిర్వాహకులకు రూ.50వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాలాధారణ గురుస్వాములు, శివ స్వాములు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీలోని శివాలయంలో బుధవారం నిర్వహించిన శివ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | ఫిబ్రవరి 20, 2025 | www.navatelangana.com

బాధితులకు కొత్తగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

చారకొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి 167 రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇండ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అక్రమంగా 29 ఇండ్లను జేసీబీలతో నేలమట్టం చేయడంతో పేదలంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, బాధితులకు వెంటనే నూతన ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. చారకొండ మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు బాధితుల నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి బైపాస్ బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపియకుండా హఠాత్తుగా వచ్చి అధికారులు, పోలీసు భారీగా మోహరించి వారి ఇండ్లను నేలమట్టం చేశారన్నారు. కనీసం తమ ఇంట్లో ఉన్న సామాన్లను తీసుకోవడానికి సమయం ఇవ్వండని అడిగినా ఇవ్వకుండా దౌర్జన్యంగా, నిర్దాక్షణంగా కూల్చివేశారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన నష్ట పరిహారం బాధితులకు ఏమాత్రం సరిపోదని వారికి ఇచ్చిన పరిహారం కనీసం 100 గజాల జాగా కూడా రాని దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం బాధితులకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్వాసితులకు రూ.50లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.లేదంటే ప్రజా భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి బి.బాలస్వామి, సీపీఐ కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ డాక్టర్ శ్రీను, బాధితులు కిరణ్, అనిల్, విజయ, అలివేలు, శిరీష, అశోక్ రెడ్డి, చిట్టమ్మ, లాలమ్మ, గుండె బాల నారి వెంకటమ్మ, సుమతమ్మ, కవిత, నూనె విష్ణు, సైదమ్మ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలి

- ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పి.లక్ష్మణ్



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలు, సేవా సహకార గుణాలు పెంపొందించుకోవాలని ప్రముఖ సైకాలజిస్ట్ పి.లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేకే. రెడ్డి పాఠశాల విద్యార్థులకు శివగంగా ఫంక్షన్ హాల్లో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలు, నిర్మాణాత్మక సాధన, మంచి అలవాట్లు, సమ దృష్టి మొదలకు లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అక్షర సంపదతో సమాజంలో ఏదైనా సాధించడానికి అవకాశం ఉందని తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి వారికి కావలసినవి అందిస్తున్నారని వారి కళలను సహకారం చేయాలని సూచించారు. పరీక్షలు సమీ పిస్తున్నందున ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే.కార్తీక్ కుమార్, యు.బాలు, ఉపాధ్యా యులు నరేందర్, పాషా, అనిత, విష్ణువర్ధన్ గౌడ్, మాధ్యూ, కిషోర్, స్మితా, సమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో భయపడుతున్న ప్రజలు

నవతెలంగాణ-అచ్చంపేట



పట్టణంతో పాటు, సమీపంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు, పల్లె ప్రజలు భయపడుతున్నారు. మూడు రోజుల క్రితం పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఇద్దరు మహిళలు బుర్కా ధరించి ఒకరి ఇంట్లోకి చొరబడ్డారు. మహిళలు చంపుతామని బెదిరించి ఆమె మెడలో ఉన్న 12 తులాల బంగారం దోచుకెళ్లారు. ఈ సంఘటన మరువక ముందే మళ్లీ మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో బాలయ్య గౌడ్ కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లారు. మిట్ట మధ్యాహ్నం పట్టపగలు తాళం పగలగొట్టి దొంగలు పడ్డారు. 5 తులాల బంగారం, 50 తులాల వెండి, రూ.80వేలు నగదు దోసుకెళ్లారు. దొంగల కోసం అచ్చంపేట పోలీసులు ముమ్మరంగా గాలింపు చేసే చర్యలు తీసుకుంటున్నారు.

4వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట వాలీబాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిమ్మాజి పేట మండల కేంద్రంలో నిర్వహించే 4వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి రావాలని నాగర్‌కర్నూ లు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డిని బుధవారం నిర్వాహకులు కలసి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఈవట్టేపు సందీప్, విష్ణు, సెవాగ్, వినోద్, అబ్బు, శరత్ తదితరులు వున్నారు.

ఉద్యోగానికి ఎంపికైన 40 మంది ఎంపిక

నవతెలంగాణ-కల్వకుర్తి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్-సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళలో ద్వారా ఎంపిక చేసిన 50మంది మహిళలు తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో బుధవారం ఇంటర్వ్యూకి హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియలో ద్వారా 40 మంది మహిళలు ఉద్యోగం సాధించినట్లు ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన మహిళలు శుక్రవారం నుంచి విధులకు హాజరవుతారని తెలిపారు. ఈసందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన మహళలు టాస్క్-సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత సభ్యులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సంత్ సేవాలల్ మహాభోగ్ బండార్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

గిరిజనుల ఆరాధ్య దైవమైన సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286 జయంతి సందర్భంగా గురువారం కొల్లాపూర్ పట్టణంలోని గిరిజన భవనంలో 'మహాభోగ్ బండార్' కార్యక్రమాన్ని కొల్లాపూర్ తాలూకాలోని అన్ని తండాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గిరిజన ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని తాలూకా గిరిజన నాయకుడు కొల్లాపూర్ మాజీ జడ్పీటీసీ హన్మంతు నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.అశోక్, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు శంకర్ నాయక్, శ్రీరాం నాయక్, చంద్రశేఖర్ నాయక్, రమేష్ నాయక్, గిరిజన నాయకులు గోపి నాయక్, గోవిందు నాయక్, గోపాల్ నాయక్, బద్యా నాయక్, కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి విజయవంతం చేయడానికి కొల్లాపూర్, కోడేర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాలలోని అన్ని గిరిజన గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సిలాల్ నాయక్, అన్ని మండ లాల తహసీల్దారులు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10గంటలకు పట్టణంలోని మాధవస్వామి దేవాలయం నుంచి ద్విచక్ర వాహనాల ర్యాలి నిర్వహించి 11గంటలకు గిరిజన భవనం ఆవరణలో 'మహాభోగ్ బండార్' ఉంటుందన్నారు.

కొల్లాపూర్ పట్టణంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు స్టేట్ టాస్క్ ఫోర్స్ డైరెక్టర్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో డాగ్ స్క్వాడ్‌తో ప్రతి ఇంటిని, ప్రతి బెల్టు షాపుని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనర్లలతో వెట్టి చాకిరి చేపిస్తే కఠిన చర్యలు : ఆర్డీఓ మాధవి



నవతెలంగాణ-అచ్చంపేట

మైనరు బాల బాలికలతో వెట్టిచాకిరి చేపిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని అచ్చంపేట ఆర్డిఓ మాధవి అన్నారు. ఆర్డీవో కార్యాలయం ఆవరణలో మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహనలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ అండ్ లేబర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వెట్టిచాకిరీ, ఇతర పనుల కోసం మనుషులను ఉపయోగిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని ఆర్డిఓ హెచ్చరించారు. ఇద్దరు బాల కార్మికులకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారు. కార్యక్రమంలో అచ్చంపేట డీటీ కేశవులు, ఎస్సై రమేష్, నేషనల్ ఆదివాసి సాలిడారిటీ కాన్సిల్ లీగల్ అడ్వైజర్ విజయరాజు, పీపుల్స్ యూనియన్ ఫర్ లిబర్టీ అండ్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.భూపతి, పి.విష్ణు, ఎఫ్ఎస్‌డీ సంస్థ ప్రతినిధులు కె.మహేష్, ఎ.వెంకట రాజు, బి.మహేష్, జయప్రకాష్, కోనేరు సంస్థ నుంచి అంజి, స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వార్ల వెంకటయ్య



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పొరేట్ శక్తులకు మాత్రమే అనుకూలంగా ఉన్నదని బడ్జెట్ గణాంకాలను సవరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వార్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తులకు రాయితీలుస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతున్నదన్నారు. సంక్షేమాన్ని విస్మరిస్తూ పూర్తిగా సంక్షేమ పథకాలకు గణనీయంగా బడ్జెట్ తగ్గించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు చట్టాలను వెనక్కి తీసుకుంటూనే రైతాంగంపై వచ్చే జీఎస్టీ డబ్బులు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలో పెట్టుకొని రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నదన్నారు. కార్మిక చట్టాలను ఏప్రిల్ నుంచి అమలు చేస్తున్నదని, దీంతో కార్మిక వర్గం పూర్తిగా తమ స్వేచ్ఛను కోల్పోతున్నదన్నారు. మధ్యతరగతి ప్రజలకు కొంత ఊరటనిస్తూ పేద ప్రజానీకాన్ని పూర్తిగా నడ్డి విరిసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ తమ విధానాలను మార్చుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, దేశనాయక్, బి.ఆంజనేయులు, సీ.ఆంజనేయులు, శివవర్మ, శంకర్, ఈశ్వర్, బాలస్వామి, అశోక్, సీపీఐ నాయకులు ఆనంద్ జి, కిషన్ జి, శివశంకర్, వెంకటయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు..

- టీపీసీసీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్
- ఏడాదిలోనే రైతులకు రూ.53వేల కోట్లు ఇచ్చిన ఘనత మాదే
- ఇచ్చిన మాట నిలబెట్టుకోని చరిత్ర కేసీఆర్ ది
- ప్రజలను, రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం..!



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నా రని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించిన 6 గ్యారంటీ పథకాల తో పాటు నూటికి 90 శాతం హామీలను ఏడాది కాలంలోనే అమలు చేసి చూపించామని టీపీసీసీ అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లులో ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ నిర్వహించిన రైతు దీక్షల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలపై బాలాజీ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.25 వేల చొప్పున నాలుగు సార్లు చేసిన విషయం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ పేరుతో దాదాపు రూ.23వేల కోట్లను రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. వాటితో పాటు రైతుల సంక్షేమం కోసం మరో రూ.30 వేల కోట్లు ఏడాదిలోనే ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇంత చేస్తున్నప్పటికీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు, మాజీ మంత్రి కేటీఆర్ ఓటమిని జీర్ణించు కోలేకపోతున్నారని ఆయన దుయ్యబట్టారు. అధికారం పోయిన నాటి నుంచి ఫామ్ హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రజా సమస్యలు ఏం తెలుస్తాయని మండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని స్థితిలో మీరు ఉంటే అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో కాల యాపన చేసి ప్రజలను మోసం చేశారని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు.

- కుల గణన చేసి సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు..

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాహుల్ గాంధీ సూచనతో తెలంగాణ రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ఉద్యోగులతో కుల గణన చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని బాలాజీ సింగ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ 42శాతం సీట్లు కేటాయిస్తుందని బీఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన వారికి అహం కారం తగ్గలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో గుండు సున్న ఫలితాలు వచ్చిన ప్పటికీ వారిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంత రం బీఆర్ఎస్ నామ రూపాలు లేకుండా పోతుందని చెప్పారు.

రాష్ట్రంలో ఎంతో చేశామని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎందుకు అభ్యర్థులను నిలబెట్టలేదని ప్రశ్నించారు. బీజేపీ నాయకులతో కుమ్మక్కై, ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టలేదని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కల్వకుర్తి అచ్చంపేటతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే నాలుగేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడమే కాకుండా జిల్లాను అన్ని రంగాలలో అభి వృద్ధి చేయడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి ఏనాడైనా బీఆర్ఎస్ నాయకులు కేంద్రం తో పోరాడారా అని ప్రశ్నించారు. రాజకీయ బిక్ష పెట్టిన పాలమూరు జిల్లాను మాజీ సీఎం కేసీఆర్ అభివృద్ధి విషయంలో వివక్ష చూపారని ఆయన మండిపడ్డారు. కల్వకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్టీ నాయకులందరూ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని దీక్షలు చేసిన వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

ట్యాంక్ చుట్టూ చెట్ల పొదల తొలగింపు

నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ-వంగూరు



మండల పరిధిలోని మాచినోనిపల్లి గ్రామంలో ఉన్న మినీ ట్యాంక్ చుట్టూ చెట్ల పొదలు అల్లుకొని ఉండటం వలన నీళ్ల పట్టుకోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కార్యదర్శి రాధిక స్పందించి బుధవారం నీళ్ల ట్యాంక్ చుట్టూ ఉన్న పొదలను తొలగించారు. ఇంతకముందు సర్పంచులు ఉండడంతో గ్రామాల సమస్యలను పట్టించుకోని ఎప్పటికప్పుడు పరిష్కరించే వారు. కానీ ప్రస్తుతం అధికారుల పాలన, స్పెషల్ ఆఫీసర్ ఉండడంతో గ్రామాలలో ఉన్న సమస్యలను అంతగా పట్టించుకోవటం లేదని చెప్పసాగారు. గ్రామాలలో ఉన్న సమస్యలను చెప్పుకోవాలంటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని గ్రామాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఆధ్యాత్మికతతోనే శాంతియుత జీవనం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- తెలకపల్లి

ఆధ్యాత్మికతతోనే శాంతియుత ప్రశాంతమైన జీవనం సాధ్యమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శివాలయంలో శివ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాలాధారణ దీక్ష స్వాములు, భక్తులతో కలిసి శివలింగానికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన తోటివారితో మనస్పర్ధలు లేకుండా ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకొని సహజీవనం చేస్తూ సమాజ వికాసానికి తోడ్పాటును అందించాలన్నారు. నిత్యం భగవత్ నామస్మరణతో మానసిక ప్రశాంతత ఏర్పడి ఘర్షణలకు తావులేకుండా సంఘజీవనాన్ని కొనసాగించడానికి వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం శివ స్వాములకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీలు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ : ఇద్దరు మృతి

నవతెలంగాణ-తాడూరు

బస్సును ఓవర్టేక్ చేయబోయి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను కారు ఢీకొన్న ఘటన తాడూరు మండలం గుంతకోడూరు గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తెలకపల్లి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన అతినారపు శ్రీనివాసులు(40), శేఖర్(33) వాళ్ల బంధువుల పెళ్లి సంబంధం పని నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చారు. సాయంత్రం 6గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా మండలంలోని గుంతకోడూరు గ్రామ సమీపంలో బస్సును ఓవర్టేక్ చేయబోయి కారు తమ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందా రు. స్థానికులు గమనించి 108కి సమాచారం ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతులను మార్చురీలో ఉంచారు. ఓకే కుటుం బానికి చెందిన (బాబాయ్, కొడుకు) మృతి చెందడంతో బంధువులు జిల్లా ఆస్పత్రికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవాలు



నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని స్థానిక మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు.ప్రధానోపాధ్యాయులుగా బి.నవ్య, డీఈఓగా పూజ, కలెక్టర్‌గా పి.గణేష్, మరి కొంత మంది ఉపాధ్యాయులుగా చక్కని వేషధారణతో అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆనంద్ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో..

మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు చక్కటి వేషధారణతో ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా డీఈఓగా చరణ్, డిప్యూటీ డీఈఓగా ప్రమీక్ష, ఆర్‌జేడీగా నక్షత్ర, ఎంఈఓగా స్వాతి, కరస్పాండెంట్‌గా శ్రీరామ్, చైర్మన్‌గా ప్రణవి, ప్రిన్సిపాల్‌గా రామ్ చరణ్, వైస్ ప్రిన్సిపాల్‌గా అక్షిత, కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాల్‌రాజ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న గుడ్ షెపర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించారు. కలెక్టర్‌గా అమూల్య, డిప్యూటీ కలెక్టర్‌గా సాయి వైష్ణవి, డీఈఓగా చైతన్య ఎంఈఓగా సాయి కుమార్, హరిని, మేనేజర్‌గా ఎండి.హర్షద్, ప్రిన్సి పాల్‌గా నోవా, మౌనిక వ్యవహరించారు. పాఠాలను చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ షమీం బేగం, ప్రిన్సిపాల్ వరప్రసాద్, ఉపాధ్యా యులు సుధామాధురి, సురేష్, రాజు, అరుణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

'ఛత్రపతి శివాజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం'



నవతెలంగాణ - తిమ్మాజిపేట

బహుజన చక్రవర్తి, గొప్ప పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యువజన సంఘం అధ్యక్షులు చింతకాయల శివ పలువురు నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ వీరత్వం రాజకీయ ప్రతిభకు ప్రతీకగా నిలిచిన చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం విజయాలతో మానవీయ విలువలతో నిండి ఉంటుందన్నారు. తన రాజ్య పాలనలో పరమత సహనంతో ఉండి, కుల-మత భేదాలు లేకుండా పాలన కొనసాగించిన గొప్ప యోధుడని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, యువజన సంఘ సభ్యులు బాలు, శేఖర్, వెంకటేష్, శివ, నవీన్, అజయ్, విజయ్, నరేష్, శివ పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వీరత్వం, శౌర్యత్వం ఎంతో గొప్పవని గొప్ప గొప్ప చక్రవర్తులను కూడా చీల్చి చెండాడినటువంటి చరిత్ర చత్రపతి శివాజీకి కలదని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు కళ్ళ అద్దాలు పంపిణీ



నవతెలంగాణ-పెబ్బేర్

పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం వారి ఆధ్వర్యంలో 15 రోజుల క్రితం దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో కార్యక్రమాన్ని నేషనల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కింద ఏర్పాటు చేశారు. రాష్ట్రీయ బాల స్వస్త్రియా కంటి డాక్టర్స్ విద్యార్థినీ, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు తక్కువగా ఉన్న విద్యార్థులుగా అంజలి, ఉష ప్రియా, మహేష్‌గా, ఐ డాక్టర్స్ ముగ్గురు విద్యార్థులను గుర్తించారు. వారికి కంటి సుచనాలను నేషనల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం డాక్టర్స్ పంపించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న ఉషా ప్రియాకు, బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్న అంజలికి, మొదటి సంవత్సరం చదువుతున్న మహేష్‌కు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, ఉషా ప్రియకు, అంజలికి కళ్ళజోడు అందించారు.కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు ఉన్నారు.

గురుకుల కోచింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ కరువు : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-పెబ్బేరు

గురుకుల కోచింగ్ సెంటర్‌లపై అధికారుల పర్యవేక్షణ కరువైందని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు జమ్మిచేడు కార్తీక్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని కోచింగ్ సెంటర్లను పరిశీలించారు. ప్రవేట్ సంస్థ అయిన గురుకుల కోచింగ్ సెంటర్లలో ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు కోచింగ్ సెంటర్ నడుపుతూ అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల తో వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా నడుపుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు లేకపోయినా ఉన్నాయంటూ తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి విద్యార్థులతో వేలకు వెల్లు ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్యార్థులకు సరైన టాయిలెట్స్, బాత్రూమ్స్ రేకుల గుడిసెలు వేసుకొని నడుపుతూ అలాగే విద్యార్థులతోనే వేట్టి చాకిరీ చేస్తున్నారు. డీఈఓ గానీ, ఎంఈఓ అండదండలతో నడుపుతూ ఉన్నతాధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడుతుంది. దీనిపైన ఉన్నతాధికారులు విచారణ చేసి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను మూసివేయాలని జమ్మిచేడు కార్తీక్ డిమాండ్ చేశారు.

ఇందిరా మహిళ క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి నూతన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్‌లో దోహదపడతాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజినేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు,ఈశ్వరయ్య,ముఖ్తార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నసీర్ వాల్యా నాయక్, గోవింద నాయక్ సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకటస్వామి అమృత్ రెడ్డి అవంతి శంకర్ ఎక్స్ ఎంపీటీసీ అంజి ఏపీఎం విజయ సీసీలు రామస్వామి ప్రశాంత్ కమల కంప్యూటర్ ఆపరేటర్ స్వామి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాసిల్దార్ జనంపల్లి శ్రీరాములు మండల అభివృద్ధి అధికారి జి కథలప్ప ఎంపీ ఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో బీరం రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ అగ్రికల్చర్ క్లస్టర్ ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న అనూష వివాహ వేడుకలు పెబ్బేర్ పట్టణ పరిధిలోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగింది. నూతన దంపతులను వేడుకలకు హాజరై నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు కొండయ్య, యువ నాయకులు విజయ్ కుమార్, ప్రసన్నకుమార్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ.కురుమూర్తి, పెబ్బేరు మండల జర్నలిస్ట్ ఎం.శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయండి

- మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



నవతెలంగాణ - మక్తల్

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 21వ తేదీ శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను మఖ్తల్ నియోజకవర్గం లోని 7 మండ˘లాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. శుక్ర వారం మధ్యాహ్నం 1గంటలకు సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుం టారని, మెడికల్ కాలేజీ ఆవరణలో నూతనంగా చేపట్టిన 100 పడకల మెడికల్ కాలేజీ, ఎంసీహెచ్ విభాగం (తల్లీబిడ్డల కేంద్రం) తోపాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడపనున్న పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం, జిల్లా మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి గారు, ఇన్‌చార్జి మంత్రి దామోదర గారు, ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని పెద్ద ఎత్తున మఖ్తల్ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటనకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో.. టీడీపీ నాయకుల సమావేశం



నవతెలంగాణ - నారాయణపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ సమావేశం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ వార్డు మండల కమిటీలపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం గురించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సమావేశానికి నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందన్ పల్లి మాజీ ఉప సర్పంచ్, టీడీపి పార్లమెంట్ హడ్ హక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్, మొగులప్ప, నారాయణ, వెంకటప్ప, నారాయణ, నర్సప్ప, వీరన్న గౌడ్, వెంకటప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహ జంటకు బహుమతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా లోకుర్తి గ్రామానికి చెందిన అనిల్, మమత కులాంతర వివాహం చేసుకుని ప్రోత్సాహక బహుమతి కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగ ప్రభుత్వం స్పందించి ఆ జంటకు రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ప్రోత్సాహక బహుమతి మంజూరు కాగా అట్టి చెక్కును లబ్దిదారులకు నారాయణ పేట శాసన సభ్యురాలు డా. చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేసినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శివారెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు డైరెక్టర్ బోయ శరణప్ప, జిల్లా కార్యాలయ సిబ్బంది పూజారి నర్సింహులు వసంత్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని మరికల్ గ్రామానికి చెందిన న్యాయవాది అయ్యప్ప బుధవారం తన సొంత ఖర్చులతో మరికల్ గురుకుల పాఠశాల, మణికంఠ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ దేశంలో మహానుభావుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద, చత్రపతి శివాజీ వీరి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగలని అన్నారు. విద్యార్థి జీవితంలో మార్కులు ముఖ్యం కాదని రిమార్కులు లేని జీవితాన్ని గడపాలని, ప్రపంచంలో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నతంగా అభివృద్ధి చెందుతుందని రాబోవు కాలంలో ఆ అభివృద్ధిలో విద్యార్థులు భాగం కావాలని జన్మనిచ్చిన తల్లిదండ్రులను చదువు చెప్పిన గురువులను పుట్టిన ఊరును, ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మణిమాల , రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటరాములు, లక్ష్మీకాంత్, శ్రీకాంత్, మహేష్, వినయ్, వెంకటేష్, వంశి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ.. న్యాయబద్ధంగా జరగలేదని నిరూపిస్తావా

- బహిరంగ చర్చకు సిద్ధమా
- మందకృష్ణ మాదిగకు సతీష్ మాదిగ సవాల్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

30 ఏళ్లపాటు మాదిగల సుదీర్ఘమైన పోరాటం తర్వాత సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ అమలుకు పునుకుంటే మాలలకు అన్యాయం జరుగుతుందనీ మంద కృష్ణమాదిగ మరో కుట్రకు తెరలేపాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సతీష్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్గీకరణ ఉద్యమానికి ఎటువంటి సంబంధం లేని అవగహన లేని విఠల్, పృధ్వీరాజ్‌ను పక్కన కూర్చోబెట్టుకొని మీడియా ముందు మందకృష్ణ మా ట్లాడటం వెనక బీజేపీ కుట్ర దాగి ఉందన్నారు. ఏబీసీడీ వర్గీకరణ న్యాయంగా జరగలేదని నిరూపిస్తే... బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీల జనాభా తగ్గిందని 52 లక్షలు మా త్రమే మాదిగలు ఉన్నారన్న విషయం గుర్తు చేశారు. సామా జికంగా , ఆర్థికంగా , రాజకీయంగా మాదిగలకు న్యాయం జరిగితే మందకృష్ణ మాదిగకు ఉనికి ఉండదని బీజేపీకి రాజకీయ ప్రయోజనం కోల్పోతారని, అందుకే మరో కుట్రకు తెరలేపారని దుయ్యబట్టారు. బైండ్ల సామాజిక వర్గానికి చెందిన కడి యం శ్రీహరి ఒకరు బాగుపడితే మిగితా వారంతా ఆర్థికంగా అభివృద్ధి చెంది నట్లేనా అని ప్రశ్నించారు. మాదిగలు, బుడగ జంగాలది అదే పరిస్థితి నెలకొంది. 63 కు లాలలో 26 కులాలను అటు ఇటు కలిపి ఏబీసీడీ వర్గీకరణ చేస్తుంటే తమకేదో నష్టం వాటిల్లుతున్నట్లు గగ్గోలు పెట్టడం బావ్యం కాదన్నారు. శంకులో పోస్తేనే తీర్థం అన్న చందంగా మోడీ వర్గీకరణ చేస్తేనే న్యాయమా రాష్ట్ర ముఖ్య మం త్రిగా ఉండి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తుంటే ఎందుకు పెడ గగ్గోలు పెడుతు న్నారని ప్రశ్నించారు. అర్థ పర్థం లేని విదంగా మాట్లాడి ఏబీసీడీ వర్గీకరణ జా ప్యం గాకుండా తెలంగాణ ప్రభుత్వానికి అన్ని సామాజిక వర్గాల వారు సహ కరించాలని యక్షప్రశ్నలు వేస్తే వారికి దండన తప్పదని హెచ్చరించారు.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే

నారాయణపేట - మక్తల్



మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా జుబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి .. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... దేశంలోని ప్రతి స్త్రీని తన సోదరిలా శివాజీ మహారాజ్ భావించారని, అన్ని వర్గాల వారిని సమానంగా ఆదరించిన గొప్ప యోధుడు అని అభివర్ణించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చేట్టే ఆర్టీసీ బస్టాండ్..?

- నిరపయోగంగా బస్టాండ్
- చెట్టు నీడనే ప్రయాణికులకు ఆశ్రమం
- పట్టించుకోలేని అధికారులు
- కష్టాల్లో ప్రయాణికులు



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారులు చూస్తున్నామని చెప్తున్నా మరోపక్క ఏళ్ల తరబడి ఉన్న బస్టాండ్ ప్రారంభం కాక స్థానికంగా బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు వేసవి, చలికాలం , వర్షాకాలం లో అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేసే పరిస్థితి దాపురించింది. ఇదిలా ఉండగా మరో పక్క చెట్లే ఆర్టీసీ బస్టాండ్ లాగా మారిపోయిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్ లోని చెక్ పోస్ట్ దగ్గర అధికారులు నిర్మించిన బస్టాండ్ వినియోగంలో లేకపోవడంతో ఉట్కూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర హైదరాబాద్, మహబూబ్ నగర్ , మరికల్ , మద్దూర్ రాయచూర్ , నారాయణపేట, మక్తల్ తదితర పట్టణ ప్రాం తాలకు చుట్టుముట్టు గ్రామాలకు వెళ్లి వందలాది ప్రయాణికులు చెట్ల కింద నిలబడి టీ డబ్బాల చాటున నిలబడి బస్సుల రాక కోసం ఎదురుచూసి ప్రయాణం చేసే పరిస్థితి నెలకొన్నది. చెట్లే ఆర్టీసీ బస్టాండ్ గా మారి పోయిందని స్థానికులు ప్రయాణికులు వా పోతున్నారు. ఏళ్ల తరబడి చెట్ల కింద డబ్బాల చాటున నిలబడి బస్సులు రాక కోసం ఎదురు చూసి ప్రయాణం చేసే పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు, స్థానికులు పేర్కొంటున్నారు.

భానుడు భగభగ ...

గత కొన్ని రోజుల నుంచి ఉదయం 10:00 అయితే చాలు భానుడు భగభగమంటూన్నాడు. బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బంది తప్పడం లేదు. చెట్ల కింద దెబ్బల చాటున నిలబడ్డ భానుడు చికాకు విలవిలాడుతున్న పరిస్థితి. మరో పక్క ఎండలో నిలబడి బస్సు రాక కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొన్నది. సరేనా బస్టాండ్ లేక అంబేద్కర్ చౌరస్తా నుంచి చెక్ పోస్ట్ దాదాపు కిలోమీటర్ దూరం ఉంది. అక్కడ దాదాపు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన బస్టాండ్ ప్రారంభం కాక నిరుపయోగంగా మారి శిథిలవస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు నా నా అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు అటు బస్టాండ్ ప్రారంభం చేయటం లేదని, ఉట్కూర్ అంబేద్కర్ చౌరస్తాలో తాత్కాలికంగా బస్ షెల్టర్ నిర్మించడం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .



ప్రయాణికుల కష్టాలు అధికారులకు కనిపించవా ? అని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికుల ఇబ్బందులు పై ఆర్టీసీ అధికారులు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు ఎండలో వానలో నిలబడి బస్సు రాక కోసం ఎదుర్కొంటున్నారన్న విషయం తెలిసి అధికారులు తిరుగుతున్నప్పటికీ చెట్ల కింద డబ్బాల చాటున నిలబడ్డ ప్రయాణికుల ఇబ్బందుల గురించి అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రయాణికులు, స్థానికులు పేర్కొంటున్నారు.

రోడ్లపై బస్సులు ..

ఆర్టీసీ బస్ స్టాండ్ చెక్ పోస్ట్ దగ్గర గ్రామానికి దూరంలో ఉండడం, ప్రారంభం కాకపోవడంతో ఊట్కూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో బస్సులు రోడ్లపైనే నిలబెట్టి ప్రయాణికులకు ఎక్కించుకునే పరిస్థితి ఏళ్ల తరబడి కొనసాగుతుంది. ఒక్కొక్కసారి బస్సులు అన్నీ ఒకటేసారి రావడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతోంది . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు స్థానికులు కోరుతున్నారు.

బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి..

ఊట్కూర్ గ్రామం స్థానికంగా బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ఎండలో నిలబడి బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి . బస్టాండ్ ప్రారంభించే వరకు తా త్కాలికంగా ఆర్టీసీ అధికారులు బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి.

\- రహీం, పోర్ల



అధికారులు స్పందించాలి..

వేసవి, చలి, వర్షాకాలంతో పాటు నిత్యం ప్రయాణికుల పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆర్టీసీ అధికారులు స్పందించాలి. బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి. తాత్కాలికంగా బస్సు షెల్టర్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

\- నారాయణ, సీఐటీయూ మండల కన్వీనర్.



యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవ తెలంగాణ - నారాయణపేట

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ఎదుట బుధవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని డాక్టర్ మదన్‌హన్‌రెడ్డి, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటా్లడుతూ చత్రపతి శివాజీ ఆశయాలను ఈ తరం యువత కొనసా గించాలని అన్నారు. చత్రపతి శివాజీ గొప్పతనాన్ని, ఆయన చేసిన ధైర్యసాహసాలను, సేవలను కొనియాడారు. చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. రక్తదానం పై అవగాహన కల్పించి యువతకు సం దేశం ఇచ్చారు. ఒకరి రక్తదానం ఇంకొకరికి ప్రాణ దానం అని అన్నారు. రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావడం చాలా సంతోషమని క్యాంప్ లో 50 యూనిట్స్ బ్లడ్ సేకరించామని తెలిపారు. నారాయణపేట యువకుల్ని ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం ప్రాణదానం అని, ప్రతినిత్యం ఎంతోమంది గర్భిణీ స్రీలు రక్త హీనత కలిగిన వ్యక్తులు, డయాలసిస్, క్యాన్సర్, తల సేమి యా, డెంగ్యూ లాంటి పేషెంట్లు బ్లడ్ దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఫౌండేషన్ జిల్లా



ప్రెసిడెంట్ ప్రవీణ్, డైరెక్టర్ గణేష్, వెంకటేష్, హరికృష్ణ, రాంప్రసాద్, కాశీనాథ్, రవి, మణి వర్ధన్, యువకులు, ల్యాబ్ టెక్నీషి యన్స్ పాల్గొన్నారు.

శివాజీ ఆశయ సాధనకు కృషి చేయాలి..
- భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్

చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో యువత పయనించి అందరికీ ఆదర్శంగా నిలవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి నిర్వాహకులు ఖడ్గం అందజేశారు. అంతకముందు ఆయనను నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, నర్సింహులు, శివరాజ్, చామకూర నగేష్, ఎం. సంతోష్, వెంకటరావు, నర్సింహులు, కృష్ణ, నగరి నాగురావు, మేంగ్జీ నందుకుమార్, బసుదే అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శివాజీ గొప్ప హిందూ రాజు : ప్రిన్సిపాల్

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని పీస్ ఏంజెల్స్ హై స్కూల్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల యజమాన్యం శివాజీ చిత్రపటానికి పూల మాల వేసి శివాజీ జీవిత చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘు జీవన్ మాట్లాడుతూ మౌర్య సామ్రాజ్య మరాఠీ యోధునిగా శివాజీ పట్టాభిషేకం 350 ఏళ్ల సందర్భంగా శివాజీ మహారాజ్ మన నారాయణపేట ప్రాంతంలో లోకాయపల్లి రాణీ లక్ష్మీ సంస్థానానికి శివాజీ మహారాజ్ వచ్చారని అన్నారు. 1677వ సంవత్స రంలో అదేవిధంగా శ్రీశైలం ప్రాంతాలలో పర్యటిం చినట్లు మన పూర్వీకులు ఆనవాళ్లు ఉన్నాయని అన్నా రు. విద్యార్థులు కూడా శివాజీ మహారాజ్ స్ఫూర్తి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకానికి.. రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు



నవతెలంగాణ - నారాయణపేట

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి వ్యవసాయ కూలీలకు, పేదలకు అనేక వాగ్దానాలు ఇచ్చి, సంక్షేమ పథకాలు ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు చేయకుండా కూలీలను, పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు విమర్శించినారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం పాటు పడతామని చెప్పి మొన్న ప్రకటించిన బడ్జెట్లో సంక్షేమ రంగంతో పాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా నిధులు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్ల కేటాయించ వలసి ఉంటే కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని అని ప్రశ్నించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పెద్ద ఎత్తున కూలీలను తగ్గిస్తూ పనులు కలిపించడం లేదని, చేసిన పనికి వారం వారం వేతనాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా తగిన నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలి రూ.800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12, 000 రూపాయలు , పట్టణ కేంద్రాలలో ఉపాధి హామీని అమలు చేస్తామని, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, దళితులకు రూ.12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని సూచి ంచారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో పేదలు సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. భూముల పట్టాల కోసం రానున్న కాలంలో పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు బాలప్ప, శివ కుమార్, శ్రీనివాస్, ఆనంద్, శరణుబస్సప్ప తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణకు రైతులు సహకరించాలి

- భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లిస్తాం
- కాంగ్రెస్ నాయకులు

నవతలెంగాణ - మక్తల్

మక్తల్ - నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, సూచించారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో చేపట్టిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణ పేట్ జిల్లా వాసుల దశాబ్దాల కళ అయిన 69 జీవోను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే మక్తల్, నారాయణపేట , కొడంగల్ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ.. ఈ పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని అన్నారు. మక్తల్ ప్రాంతం నుంచే నీటిని ఎత్తిపోసి మక్తల్ పరిధిలోని జక్లేర్, గుడిగండ్ల, ఉట్కూరు మండలం తో పాటు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. అయితే రాజకీయ విపక్షాలు దురుద్దేశంతో రైతులను రెచ్చగొట్టి భూసేకరణ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారి ఉచ్చులో రైతులు పడవద్దని సూచించారు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, ఈ సర్వే జరిగితేనే ఎవరి పొలాలు కోల్పోతాయో తెలుస్తుందని, ఈ సర్వే ని అడ్డుకోవద్దని సూచించారు. భూములు కొల్పోయే రైతులకు వంద



శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచలింగాల నగేష్, గద్వాల రవికుమార్, బోయ నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండుమిర్చి క్వింటాల్‌కు రూ. 25 వేలు ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న

నవతెలంగాణ-అలంపూర్

రైతులు పండించిన ఎండుమిర్చి పంటకు క్వింటాలుకు 25 వేల రూపాయిలు మద్దతు ధరను కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం మండల కార్యదర్శి బి.నరసింహ ఆధ్వర్యంలో బుధవారం అలంపూర్ మండల పరిధిలోని సింగవరం గ్రామ ఎండుమిర్చి రైతులను కలిసి పంటకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న మాట్లాడుతూ ఒక ఎకరాకు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి రైతులు మిర్చి పంటలు సాగు చేశారని, పండిన ఎకరం పంట మిర్చిని అమ్మిన లక్ష రూపాయలు రావడం లేదని, బహిరంగ మార్కెట్లో ధర కేవలం పది నుంచి రూ.12 వేలు మాత్రమే పలుకుతుందని, ప్రైవేట్ వ్యాపారుల చేతిలో దగా పడుతున్న రైతును మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల పై ఉన్న ప్రేమ పంట పండించే రైతులపై లేదని విమర్శించారు. తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మిరపబోర్డును



ఏర్పాటు చేసి రూ. 25 వేల కనీస మద్దతు ధరతో మిరప పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పీ. రజాక్, టీ. గోపాల్, చిన్న ఈరన్న, బాబుసాబ్, మహమ్మద్, నరసింహులు తదితర రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
గురువారం ఫిబ్రవరి 20, 2025 www.navatelangana.com

కార్పొరేట్‌కు అనుకూలంగా బడ్జెట్ : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - అలంపూర్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి రాజు, జికే ఈదన్న అన్నారు. బుధవారం అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2025, 26 ఆర్థిక సంవత్సరానికి 50.66 లక్షల కోట్లతో కేంద్రం బడ్జెట్ను ప్రవేశపెట్టిందని అందులో ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి ఎలాంటి ప్రతిపాదనలు రూపొందించలేదని నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు కొనే పరిస్థితి లేదని, ప్రజలు కొనుగోలు చేసే వస్తువులపై జీఎస్టీ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్ల కు నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని, రైతుల పంట రుణాలు మాఫీ చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటా యించ లేదని విమర్శించారు. దేశంలో రూ. 40 కోట్ల మంది ఉపాధి కూలీలు ఉన్నారని వారికి బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించి కార్మిక రైతు ప్రజల అనుకూల బడ్జెట్ గా మార్చాలని లేనియెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్పొరేట్ వ్యక్తుల నుండి పన్నులు వసూలు చేయాలని, ధనవంతులకు ఇచ్చే రాయితీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న గద్వాల జిల్లా కేంద్రంలో కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఉన్న కార్మికులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రాములు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు హాజరవుతారని తెలిపారు. జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలు అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి వెంకటస్వామి, నరసింహ, ఆశన్న, ఆలీ అక్బర్, మాలిక్ భాష, జయన్న, నూర్ అహ్మద్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

మూలకు చేరిన 2డీ ఈకో యంత్రం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 2డీ ఈకో యంత్రం తుప్పు పట్టడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వ ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన ముఖ్యమైన టెస్ట్ చేయడం కోసం 2డీ ఈకో మిషన్ గద్వాల ఏరియా జిల్లా ఆసుపత్రికి 2023 జూలైలో ప్రారంభించారు. కానీ 2డీఈకో యంత్రానికి సంబంధించిన టెక్నీషియన్ ఇంతవరకు ఆసుపత్రికి నియమించలేదు. టెక్నీషియన్ లేనందువలన గుండెకు సంబంధించిన పరీక్షలు చేయడానికి మిషన్ వాడకంలో లేదు. 2023 నుంచి 2డీ ఈకో మిషన్ వాడకం చేయకపోవడం వలన ఖరీదైన ఈ మిషన్ తుప్పు పట్టడానికి చేరువలో ఉందని కొందరు రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ జనరేషన్‌లో చాలామందికి పిల్లలకు, వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయి. గుండెకు సంబంధించిన ముఖ్యమైన టెస్ట్ 2డీఈకో, పరీక్షల్లోనే గుండెకు సంబంధించిన విషయాలు వెల్లడవుతాయి. టెక్నీషియన్ గుండెకు సంబంధించిన డాక్టర్‌ను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నియమించేటట్లు జిల్లాలోని ప్రజాప్రతినిధులు చొరవ చూపి మన గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రినీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని, తెలంగాణ ప్రభుత్వాన్ని, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యే లను, ప్రజా ప్రతినిధులను గద్వాల ప్రజలు కోరుతున్నారు.

జీ.పీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

- టీయూసీఐ జిల్లా అధ్యక్షులు సీ. హనుమంతు



నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ అనుబంధం రిజిస్ట్రేషన్ నంబర్ 106 జోగులాంబ గద్వాల జిల్లా, ధరూరు మండల కేంద్రంలో బుధవారం జరిగిన మండల జనరల్ బాడీలో టీయూసీఐ జిల్లా అధ్యక్షులు సీ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడం కొన్ని గ్రామాలలో చెక్కులు కొట్టినప్పటికీ ఈ కుబేర్లో పెండింగ్ చూపడం వలన కార్మికులకు వేతనాలు పడక గందరగోళం పడుతున్నారన్నారు. పంచాయతీ వర్కర్లకు కొత్త సంవత్సరం నుంచి నెలకు 5వ తారీఖు లోపు వేతనాలను చెల్లిస్తానని చెప్పిన ప్రభుత్వ హామీని గాలికి వదిలేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. మండలంలో గార్లపాడు నెట్టెంపాడు ఉప్పేరు కోతుల గిద్ద రేవులపల్లి చింతరేవుల ఖమ్మంపాడు తదితర గ్రామ వర్కర్లకు మూడు నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, గ్రామపంచాయతీ వర్కర్స్ జీవో నెంబర్ 51 రద్దు చేస్తూ జీవో నెంబర్ 60 ని అమలు చేయాలని, జీవో 60 ప్రకారం వర్కర్లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు రాష్ట్రంలో జిల్లాల్లో మండల కేంద్రంలో గ్రామాల్లో ఉన్న పంచాయతీ వర్కర్లు ఐకమత్యంతో ప్రభుత్వాలను నిలదీస్తూ సమస్యల పరిష్కారం కోసం చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం నూతన ధరూర్ మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ జనరల్ బాడీ అనంతరం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం కృష్ణ, చంద్రాములు మండల కమిటీ ఆధ్వర్యంలో ధరూర్ మండల ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వహిస్తూ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకరన్న ఉపాధ్యక్షులు సవరణ హనుమంతు రంగన్న మహేశ్వరి బుచ్చన్న నాగేష్ నరసమ్మ రాజేష్ ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ఉన్న జెడ్పీహెచ్ఎస్ గట్టు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థులకు తోపాటు మండల పరిధిలోని ఉన్న మాచర్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఉన్న స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లారెడ్డి వెంకటేశ్వర్లు నాగరాజు మండలం స్థాయి లో 22.02.2025 నాడు,జిల్లా స్థాయి లో 24.02.2025 నాడు నిర్వహిస్తున్నారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొనితెలంగాణ తెలుగు టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో..తెలుగు ప్రతిభ పోటీలను పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో ఇట్టి ప్రతిభ పోటీ పరీక్షలో పాల్గొన్నారు కార్యక్రమంలోని వివిధ పాఠశాల చచ్చిన ఉపాధ్యాయులు సిఆర్పిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని.. మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి



జోగులాంబ గద్వాల : నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మాదిరిగానే ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని పెద్ద ధన్వాడ ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ నేతృత్వంలో ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబును సచివా లయంలో కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని, కాలుష్య పరిశ్రమను రద్దుచేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించుకొని గద్వాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడమే లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 37 వార్డులపై రెవెన్యూ, పారిశుద్ధ్యం, మెప్మా అకౌంట్స్, ఇంజనీరింగ్ వంటి విభాగాల వారీగా సమీక్ష నిర్వహించి, ప్రతి అంశంపై సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకునే విధంగా వార్డుల వారీగా ఆస్తి, భూమి, దుకాణాల వసూళ్లను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ప్రతి బిల్ కలెక్టర్ వారం వారీ వసూళ్ల నివేదికను సమర్పించాల్సిందిగా సూచించారు. అకౌంట్స్ విభాగానికి ఉద్యోగుల వేతనాలను విడుదల చేయాలని, అన్ని లెక్కలు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య విభాగంలో ప్రతి వార్డు స్థాయిలో పారిశుద్ధ్య కార్మికుల వివరాలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేకించి, ఎక్కువ మురికితో సమస్యగా ఉన్న ప్రాంతాల్లో అదనపు కార్మికులను నియమించి పరిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. అవసరానికి అనుగుణంగా అన్ని వార్డులలో కార్మికులతో ప్రతిరోజు పరిశుద్ధ పనులను చేపట్టాలని సూచించారు. శుక్రవారం నాటికి ప్రతి వార్డు అధికారికి వార్డుల కేటాయింపులూబ్ జరగాలని, శనివారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల పరిశీలన జరిపి, ముఖ్యంగా డంపింగ్ యార్డులు, తడి, పొడి చెత్త వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నుంచి ప్రతి వార్డు అధికారి తమకు కేటాయించిన వార్డులలోనే ఉండి పనులను పర్యవేక్షిస్తూ,నిబంధనల ప్రకారం కార్యాచరణను చేపట్టాలని సూచించారు. వార్డు అధికారులు తమ పరిధిలో పారిశుద్ధ్యం, రెవెన్యూ బిల్లుల వసూళ్లు, మెప్మా కార్యకలాపాలు,లేఅవుట్లు, విద్యుత్, తాగునీరు సరఫరా వంటి అన్ని విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వార్డులో జరుగుతున్న పనులను సమిష్టిగా అమలు చేసి, క్రమంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత వార్డు అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. వార్డులలో పర్యటించి చేపట్టిన పనులను స్వయంగా పరిశీలిస్తానని, ప్రతి వార్డు అధికారికి ఆయా వార్డులపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష సమావేశం నిర్వహి ంచి పురోగతిని అంచనా వేస్తానని వెల్లడించారు. అందుబాటులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు ఆదేశించారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పనులన్నింటిని సమర్థవంతంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వార్డు అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



స్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి ..

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆధారంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న వర్కర్లకు కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, రవి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేటగిరిల వారిగా జీతాలు పెంచిందని కానీ గద్వాల మున్సిపాలిటిలో కేటగిరిల వారిగా జీతాలు ఇవ్వకుండా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా అదనంగా కార్మికులను నియమించుకోకపోవడం వల్ల కార్మికులు అదనపు పని భారాలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ పట్టణ పురవీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరి కాదన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా కార్మికులపై పని గంటలను పెంచి అదనపు పని భారాలు మోపుతున్నదని విమర్శించారు . అదనపు పని భారాలతో కార్మికులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి మహేష్ ఉపాధ్యక్షులు రాజు రఘు సహాయ కార్యదర్శులు హనుమంతు, లలితమ్మ , కమిటీ సభ్యులు శివకుమార్ , ఆటో నరసింహ, వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి కేటీఆర్‌ను ..
కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - గట్టు

బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్.ఎస్ జనరల్ సెక్రెటరీ అంగడి బస్వరాజు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సమా వేశంలో కేటీఆర్ సీని యర్ నాయకుడు అయిన అంగడి బస్వరాజు కి స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో పలు సూచనలు తెలిపారు. రాబోయే అధికారం మనదే దీనికి గద్వాల్ జిల్లా వ్యాప్తంగా ఏకం చేయాలని తెలిపారు. అందరిని కలుపుకొని ముందుకువెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా పెంచికల పాడు గ్రామంలో బీ.ఆర్.ఎస్ జెండా ఎగరవేయలని అన్నారు. భవిష్యత్‌లో మీకు అండగా నేను ఉంటానని హామీ ఇచ్చిన కేటీఆర్ .. తప్పకుండా గ్రామాలలో ప్రతి ఒక్కరినీ ఏకం చేసి బీ.ఆర్.ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తానని బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి అంగడి బస్వరాజు తెలిపారని తెలియజేశారు.

ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం దగ్గర చింతల నరసింహ నూతన సీఎస్ ఆన్ లైన్ సర్వీస్ సెంటర్‌ను గట్టు మాజీ సర్పంచ్ యుధనలక్ష్మి కృష్ణమూర్తి యూసీ బ్రదర్స్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ సర్వీస్ ధరణి భూభారతి వంటి సర్వీస్ లను ప్రజలకు అందుబాటులో పెట్టింది, మన తెలంగాణ ప్రభు త్వం కొత్తకొత్త సర్వీస్ ను కూడా ఆన్‌లైన్‌లో పెట్టింది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ప్రతి ఆపరేటర్లు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు యు. సత్య నారాయణ, మాజీ సర్పంచ్ యు యుగేందర్, సీనియర్ సిటిజన్ యు సి గోవిందప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, శ్రీనాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి గౌస్, నాగరాజు, టి గోపి వైకుంఠం, దేవన్న, వడ్డు వీరేష్, ఎం నాగరాజ్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం ఛత్రపతి శివాజీ : ప్రిన్సిపాల్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

యువతకు ఆదర్శం ఛత్రపతి శివాజీ అని కళాశాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి అన్నారు. గద్వాల పీజీ సెంటర్ విద్యార్థులు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొని మాటాడారు. తల్లిదండ్రులు జిజియా బాయి, షహజీల క్రమశిక్షణలో పెరిగి, విద్య జ్ఞానం గడించిన శివాజీ , మరాఠా సామ్రాజ్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆనాటి కాలంలో మహమ్మదీయ రాజుల దురాగతాలను అరికట్టాడని, హిందూ దేవాలయాలను పరి రక్షించాడన్నారు. హిందూ ధర్మపరిరక్షకుడుగా సమస్త మానవాళికి ఆదర్శం అన్నారు. ఆయన చూపి ంచిన మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకొని తల్లి దండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. మంగళగిరి శ్రీనివాసులు , డా. మహేందర్, వి. గణేష్, మహ్మద్ రఫీ, విద్యా ర్థులు భాస్కర్ , నరేందర్, వీరేష్ , నవీన్, బలిచక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు. బోధనేతర సిబ్బంది రమేష్ , అన్వేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ- అలంపూర్

మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ఛత్రపతి శివాజీ గొప్ప లౌకికవాది అని సమ సమాజ సేవా ట్రస్టు సభ్యులు అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలో జన్మించారని అన్నారు. ఆయన సూద్ర కులంలో పుట్టిన బహుజన రాజు అని, హిందూ మతాన్ని ఆయన ఆచరించిన ఆయన సామ్రాజ్యంలో ఉన్న అన్ని కులాలను సమానంగా చూసిన గొప్ప లౌకిక వాది అని అన్నారు. ఆయన సామ్రాజ్యంలో సైన్య ంలో ముస్లింలని ప్రధాన బాధ్యతల్లో నియమించి మత సామరస్యం పాటించారన్నారు. మారాట సామ్రాజ్యంలో బహుజన కులాలలోని పేదల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన చక్రవర్తి అన్నారు. మరాఠా సామ్రాజ్యానికి చక్రవర్తి అయిన ఛత్రపతి శివాజీ బహుజన కులానికి చెందిన వాడు కావడంతో ఆనాటి అగ్రకుల భావాజాలమున్న వారు హత్య చేయించడానికి అనేకసార్లు ప్రయత్నం చేశారని అన్నారు. నేటి యువత ఛత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకొని, లౌకికవాద హక్కుల కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రాజు, నరసింహ, మద్దిలేటి, మాలిక్ భాష, రహమద్, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో ఘనంగా బుధవారం శివాజీ గ్రూప్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో మాచర్ల గ్రామ ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ గ్రామ యువకులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆ మహారాజ్ చేసిన హిందూ ధర్మాన్ని ముందు తీసుకొచ్చేటువంటి కార్యక్రమాల్లో అందరూ పాల్గొని సనాతన హిందూ ధర్మాన్ని నిలబెట్టాలని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





యువకుడికి సన్మానం



ధరూర్ : మండలంలోని చింతరేవుల గ్రామానికి చెందిన ఆర్.వెంకట్ రెడ్డి కుమారుడు ఆర్.భాస్కర్ మొదటి ప్రయత్నంలోనే దిగ్విజయంగా సీఏ చార్టర్డ్ అకౌంటెంట్ పూర్తి చేసి ఉద్యోగం సాధించిన సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు జిల్లా సంఘం అధ్యక్షులు జి. వేణుగోపాల్, ధరూర్ మండల మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు జీ. వేణుగోపాల్, మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి ఆ యువకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి యస్. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు మున్నూరు కాపు యువత తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేసిన..
అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - గట్టు

మండలంలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఎల్. టీ. ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 12 గ్రామాలను దత్తత తీసుకొని చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో బాగంగా గుడ్ల కందడి గ్రామంలో మరమ్మతులు చేయించిన అంగన్వాడీ కేంద్రం పునప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో చెన్నయ్య, సీడీపీఓ నాగరాణి హాజరయ్యారు. బుధవారం గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలో అంగన్‌వాడి-2,3 భవనం ను మరమ్మతులు చేపించి, టాయిలెట్ నిర్మించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎల్లవేళలా సహాయం చేస్తూ అందుబాటులో ఉంటామని గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రాలు పునర్నిర్మాణం చేసి పిల్లలకు ఎంతో మేలు చేశారన్నారు. మీకు చాల ఋణపడి ఉంటామన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలు, ఎంఏఎం పిల్లల కి అదనపు పోషకాహారం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాటర్ ట్యాంకు సదుపాయం, బాల పెయింటింగ్ వంటి సౌకర్యాలతో గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో అద్భుతమైన కృషి చేస్తున్న సందర్భంగా వారికి ప్రతేకంగా అభినందనలు తెలిపారు. పంచాయితీ సెక్రటరీ ప్రవీణ్ , డీపీఏ ఆనంద్ కుమార్, భవిష్య భారత్ సంస్థ వారు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, నాగరాజు, అంగన్వాడీ టీచర్లు అరుణ, గౌరమ్మ, లక్ష్మి,ఆశ వర్కర్స్ గోవిందమ్మా, సుజాత, జయమ్మ సీ ఓ లు పరమేష్, హాలింపాష , వినోద్, ప్రతాప్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

